## వారు పచ్చిమ్రానుకే యీలాగు చేసిన యెడల
## ఎండిన దానికేమి చేయుదురో…

యేసు వాడిన సామెత – రోమా ప్రభుత్వం 'పచ్చని చెట్టుకే యీలాగు చేస్తే, ఎండిన చెట్టుకు ఇంకేమి చేస్తారో'. 'సారవంతమైన, ఫలభరితమైన చెట్టునే నరికివేస్తే, ఎండిన చెట్టును ఏమి చేస్తారో'. పరిశుద్ధుడు, నీతిమంతుడు, ఏ ద్రోహము ఎరుగని వానికే యీలాగు చేసినయెడల, పాపులకు ఏమి చేయుదురో'. ఈవిధముగ వాక్యాన్ని అర్థం చేసుకొనగలము.

ప్రియ చదువరి! మనము ఎండిన మొద్దు వంటివారమని యేసు ప్రభువు చెప్పుచున్నాడు. ఆది నుండి మనిషి చేసే తిరుగుబాటు దేవుడు మరచిపోలేదు. మనిషిని ఎందుకు చేసానని సంతాపపడిన సందర్భాలు ఉన్నాయి. వీరు లోబడని ప్రజలని కొపగించిన సందర్భాలు ఉన్నాయి. కోపంతో కొంతకాలం మాట్లాడని సందర్భాలు కూడా ఉన్నాయి. దేవుని విడచి మనిషి ఉండగలడెమోగాని, మనిషిని విడచి దేవుడు ఉండలేడు. ఎండిన మొద్దు మీదనే ఆయన దృష్టంత.

మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను నివసించువాడని (కీర్తనలు 91:1) సెలవిస్తుండగా, మహోన్నతుడైన యేసు నేరస్తులైన మనలను తన సిలువ చాటునకు తీసుకొని వచ్చి, తండ్రి నీడకు మనలను చేర్చాడు. ఇది మహా అద్భుతం. మనిషిని, మనిషి క్షమించే గుణం మనిషిలో లేదు. క్షమించుట అనేది యేసు ప్రభువే ఈ లోకానికి నేర్పించాడు. యేసులో ఉన్న ఈ క్షమాపణ గుణం వలననే నేటి ఈ ప్రపంచములో ఎక్కువమంది క్రీస్తుని అంగీకరిస్తున్నారు. ఎండిపోయిన మన జీవితాలకు, ఏ మంచి లేని మనలను లోకం క్షమించలేదు. మనం పాపులమని తీర్పు తీర్చబడిన పత్రాన్ని కొట్టివేసే అధికారం ఎవరికి లేదు కాని, యేసు ప్రభువు తన సిలువ చాటునకు మనలను తీసుకొని వచ్చి, వ్రాత పూర్వకమైన పత్రాన్ని సిలువకు మేకులతో కొట్టి ఆయనతో పాటు మనలను జీవింపజేశాడు (కొలస్సి 2:13-15).

మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా… (ఎఫెసీ 2:1). చచ్చిన వారి కొరకు ఎవరు ఏమి చెయ్యలేరు గాని, చచ్చిన వారి కొరకే యేసు చనిపోవుటకు ముందుకు వచ్చారు. అందుకే యేసు సిలువలో మరణించిన వెంటనే సమాధులు తెరవబడినవి. నిద్రించినవారు జీవంతో లేసారు. 'యెరూషలేము కుమార్తెలారా, నా నిమిత్తము ఏడ్వకుడి; మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి' అని చెప్పిన యేసు ప్రభువు, మన రక్షణ కొరకు ముందుగానే కన్నీరు కార్చి ఎండిన మొద్దును చిగురింపజేశాడు. ఎండిన మ్రానని కాల్చివేయకుండ, జీవంపోసాడు మన రక్షకుడు. ఇంత గొప్ప దేవునికి హృదయపూర్వక కృతజ్ఞతాస్తుతులు చెల్లించకుండ ఎలా ఉండగలము…!

**గడచిన మాసం సీయోను సందేశములో కొన్ని తప్పిదములు ముద్రించబడినవి. అందునుబట్టి చింతిస్తున్నాము .**

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజేషన్ బాక్స్ లో వేయగలరు…**



## నీ దివ్య జీవితాన్ని నీవే నాశనం చేసుకుంటావేమో…!

ప్రియ చదువరి! వినడానికి ఆశ్చర్యంగా అనిపిస్తుంది కదా? కాని, ఇది వాస్తవంగా 2000 సం||ల క్రిందట జరిగింది. యేసు ప్రభువు ఈ లోకమునకు నరావతారిగ వచ్చినప్పుడు, తన పనిలో పాలిభాగస్తులుగా ఉండుటకు, ఆ పనిని కొనసాగించుటకు 12 మందిని పిలిచి ఏర్పరచుకున్నాడు.

"ఆ దినములయందు ఆయన ప్రార్దన చేయుటకు కొండకు వెళ్లి దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను. ఉదయమైనప్పుడు ఆయన తన శిష్యులను పిలిచి, వారిలో పండ్రెండు మందిని ఏర్పరచి, వారికి అపొస్తలులని పేరు పెట్టెను.వీరెవరనగా ఆయన ఎవరికి పేతురను మారు పేరు పెట్టెనో ఆ సీమోను, అతని సహోదరుడైన అంద్రెయ,యాకోబు, యోహాను, ఫిలిప్పు, బర్తలోమయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడైన యాకోబు, జేలోతే అనబడిన సీమోను, యాకోబు సహోదరుడైన యూదా, ద్రోహియగు ఇస్కరియోతు యూదా అనువారు" (లూకా 6:14-16). వీరిని ఏర్పరచుటకు యేసు రాత్రంత ప్రార్దనలో గడిపినట్లు వాక్యము తెలియజేయుచున్నది. యేసు తన పరిచర్యలో 3 1/2 సం||లు శిష్యులను, తాను వెళ్ళు ప్రతి స్థలమునకు వారిని తీసుకొని వెళ్ళాడు. వారి యెదుట సూచక క్రియలను, మహత్కార్యములను జరిగించాడు. నమ్మకమైన వారని వారికి పనులను అప్పగించాడు, వారిలో యూదాకు డబ్బు సంచి బాధ్యత అప్పగించాడు. యేసు ద్వారా పిలువబడ్డాడు, ఏర్పరచబడ్డాడు కాని, యేసునే అప్పగించి తన జీవితాన్ని తానే నాశనం చేసుకున్నాడు.

నాలుగు సువార్త రచయితలు (మత్తయి, మార్కు, లూకా, యోహాను) యూదాను గురించి వ్రాసారు. యేసును చంపుటకు ప్రధాన యాజకునికి సహాయపడుటకు ఒప్పుకున్నాడు. యేసుని అప్పగించుటకు 30 వెండి నాణెములను ప్రధాన యాజకుని దగ్గరనుండి పొందాడు. యేసు వెంట ఉంటు యేసునే మోసగించాడు. అదే సమయములో తన్ను తానే మోసగించుకున్నాడు. నేత్రాశ తన జీవితాన్నే నాశనం చేసి మరణానికి దారితీసింది.

ప్రియ చదువరి! యేసు కావాలని, యేసు నా రక్షకుడని, హృదయములోనికి ఆహ్వానించి, ఆయన కొరకు జీవిస్తానని తీర్మానం చేసుకొని, యేసును మంచి స్నేహితునిగా కలిగియుండి, ఇస్కరియోతు యూదా వలె లోకాశకు లొంగిపోయి యేసుకు ఇవ్వాల్సిన స్థానమును సాతానుకు ఇచ్చావేమో? ఇస్కరియోతు యూదా, పిలిచిన యేసును విడిచి పెట్టాడు, తోటి శిష్యులకు దూరమైయ్యాడు, లోకాశలకు లొంగిపోయాడు. పశ్చాత్తాపడ్డాడు కాని, సమయము గడిచిపోయింది, ఆత్మహత్య చేసుకొనుటకు "ఈ యూదా ద్రోహమువలన సంపాదించిన రూకల నిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందుగాపడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటకి వచ్చెను" (అపో.కా. 1:18). తన దివ్యమైన జీవితమును చేతులారా పాడుచేసుకున్నాడు.

ఇస్కరియోతు యూదా పరలోకము వెళ్ళే ఆధిక్యత కోల్పోయాడు.కాని, నీకైతే ఈ దినం గొప్ప అవకాశం. నీ శరీర ఆశల కొరకు యేసును అమ్మివేశావేమో, విడిచిపెట్టావేమో! పశ్చాత్తాపపడకుంటే పరలోకం పోగొట్టుకుంటావు. దేవుని

సహవాసము పోగొట్టుకుంటావు. 30 వెండి నాణెములు ఆశించి ఇస్కరియోతు యూదా తన జీవితాన్ని పాడు చేసుకున్నాడు, నరకానికి పాత్రుడైయ్యాడు. నీవు క్రీస్తు కంటే దేనిని ఎక్కువగా ప్రేమిస్తే అది 'విగ్రహారాధనే'. అటువంటి వారు అగ్నిగంధకములతో మండు గుండములో పాలు పొందుదురు ఇది రెండవ మరణము (ప్రకటన 21:8).

ఇస్కరియోతు యూదా వలె లోకాశకు లొంగిపోయి క్రీస్తుకు దూరమయ్యావా? జీవితం నాశానమైయ్యింది ఇక నాకు వేరే మార్గం లేదని అనుకుంటున్నావా? యూదాకు తరుణం లేదుగాని, నీకు ఈ దినం గొప్ప తరుణం ఉంది.

## అత్యవసర ప్రార్థన విన్నపము

ప్రభువునందు ప్రియమైన సీయోను సందేశ పాఠకులకు క్రీస్తు యేసు నామమున శుభములు.

ప్రియులారా! మన సీయోను మందిరం ద్వారా ప్రభువు మహా కృపను బట్టి ఏడు బ్రాంచీలలో ఆరాధన జరుగుచున్నది. వీటిలో త్వరగా అభివృద్ధి పొందుచున్నది, ఉప్పుగూడలో ఉన్న బెయెర్షెబా మందిరం. 3 సం||ల నుండి పరిచర్య జరుగుచున్నది. సహో.ఉపేందర్ గారి గృహాన్ని మందిరము కొరకు తెరిచారు. మొదట ఇద్దరు లేదా ముగ్గురితో ప్రారంభించబడి, సండే స్కూల్లో 10 మంది పిల్లలు ఉండేవారు. మందిరము దగ్గర స్థానికంగా ఉండి సేవ చేసే కుటుంబాన్ని పెట్టాలని కనిపెట్టినప్పుడు. సహో. శాస్త్రి తన సతీమణి సహో. రోజ్ మేరీ ముందుకు వచ్చి అక్కడ ఉండి పరిచర్య చేస్తున్నారు. ఇప్పుడు 40 మంది పెద్దవారు, 30 మంది పిల్లలు క్రమంగా ఆరాధనకు వస్తున్నారు. ఈ నెల 28వ తారీఖున ఆదివారం ఆరాధన జరుగుచుండగ 12గం||ల సమయములో 30 నుండి 40 మంది వచ్చి, వారి మాట అంగీకరించనందున ఇవాంజలిస్టు శాస్త్రి గారిని, తన సతీమణిని, సంఘస్తులను బయటకు లాగి చెప్పులతో కొట్టి వీధిలో తరుముతూ కొట్టుకుంటు వెళ్ళారు. శాస్త్రి గారిని, రోజ్ మేరీని బాగా కొట్టినారు. అదే దినం సీయోనులో బాప్తీస్మము తీసుకోవడానికి ఉప్పుగూడా సంఘం నుండి ఇద్దరు సిద్ధపడ్డారు. ఈ సంఘటన జరిగినా వారిని విశ్వాసముతో శాస్త్రి గారు సీయోనుకు తీసుకొని వచ్చి బాప్తీస్మము ఇప్పించారు.

అనంతరం సీయోను సంఘం నుండి 15 మంది సహోదరులు వెళ్లి పోలీసు వారిని సంప్రదించడం జరిగింది. వారు స్పందించి యఫ్.ఐ.ఆర్. నమోదు చేసుకున్నారు, దర్యాప్తు చేపట్టారు. శాస్త్రి గారి కుటుంబం కొరకు, పరిచర్య కొరకు ప్రార్థించండి. కొట్టిన వారు శిక్షించబడవలెనని ఆశించుట లేదుగాని, వారు తప్పిదము గ్రహించి ప్రభువును తెలుసుకొనవలెనని ప్రార్థిస్తున్నాము.

ప్రార్థనకు ఫలితము దయచేయు దేవునికి మొర్రపెట్టి సమాధానం కొరకు వెంటాడుదము. సీయోను భవనం విషయములో కూడా దేవుడు కార్యము జరిగించుటకు ప్రార్థించండి.



# తప్పక చదవండి...ఆశీర్వాదకరం

## యేసు సిలువ మీద మరణించిన తరువాత 7 సంఘటనలు

1. దేవాలయపు తెర రెండుగా చినిగెను (మత్తయి 27:51)
2. భూమి వణకెను (మత్తయి 27:51)
3. సమాధులు తెరువబడెను (మత్తయి 27:52)
4. నిద్రించిన అనేక పరిశుద్ధుల శరీరములు లేచెను (మత్తయి 27:52)
5. యేసును సిలువ వేసిన శతాధిపతి, కావలివారు- యేసు దేవుని కుమారుడని చెప్పుకొన్నారు, (మత్తయి 27:54). దేవుని మహిమపరిచారు (లూకా 23:47)
6. యేసు కాళ్ళు విరుగగొట్టబడలేదు (యోహాను 19:33)
7. యేసు ప్రక్కన పొడవగా నీళ్ళును రక్తమును కారెను (యోహాను 19:34)

## యేసు మరణించి తిరిగి లేచిన తరువాత 7 అద్భుత ప్రత్యక్షతలు

1. మగ్దలేనే మరియకు యేసు ప్రత్యక్షత. (యోహాను 20:15)
2. ఎమ్మాయికు వెళ్ళు మార్గమున ఇద్దరు మనుష్యులకు యేసు ప్రత్యక్షత. (లూకా 24:15)
3. శిష్యులకు కలిగిన యేసు ప్రత్యక్షత. (యోహాను 20:19)
4. తోమాకు కలిగిన యేసు ప్రత్యక్షత. (యోహాను 20:26)
5. సముద్రతీరమున శిష్యులకు కలిగిన యేసు ప్రత్యక్షత. (యోహాను 21:1)
6. నలువది దినములు శిష్యులకు కలిగిన యేసు ప్రత్యక్షత. (అపో.కా. 1:3)
7. యేసు ఆరోహణ సమయములో శిష్యులకు కలిగిన యేసు ప్రత్యక్షత. (లూకా 24:50)

## గమనిక :

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును గాక!

జవాబులు వాక్యమంతా వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 14**

### యోహాను సువార్త నుండి

1. ఏ సమయములో పిలాతు యూదులతో, యేసుని చూపించి – ఇదిగో మీ రాజు అని చెప్పాడు?
2. ఈ గ్రంథమందు వ్రాయబడని సంగతులేమిటి?
3. గలిలయ సముద్రమునకు మరో పేరు?
4. దేవుని సేవకుడు ఎక్కడ ఉంటాడు?
5. దేనిని బట్టి జనులు మనలను యేసు శిష్యులని అంటారు?
6. దేవుడు యేసుని లోకమునకు ఎందుకు పంపినాడు?
7. ఎవరు దేవుని దగ్గరకు వస్తారు?
8. ఎవరి సాక్ష్యము సత్యము?
9. దేవుని ఎందుకు అడగాలి?
10. ఎవని మనవి ఆలకించబడును?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 13 సమాధానములు:** 1. నీతి ఆయుధములు 2. సమాధానపడుడని , కొరింథీయులను 3. శిక్షావిధికి కారణమైన పరిచర్య 4. భయముతో పరిశుద్ధతను 5. మాసిదోనియ సంఘములు 6. కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట ద్వారా 7. సిద్ధమైన మనస్సు కలిగి కలిమి కొలదియే ఇచ్చునది 8. ఉత్సాహముగా ఇచ్చువానిని 9. విశ్వాసము గలవారై యున్నారో లేదో 10. 2 కొరింథీ 12:21

**క్విజ్ 13 - సరియైన సమాధానములు వ్రాసినవారు:** 1. Mary Prasad 2. Jyothi Christopher 3.Madhavi 4. Rebecca Issac 5. Esther 6. Martha



**బైబిల్ క్విజ్ 7**

**సండేస్కూల్ క్విజ్ 15 సం॥ల లోపు పిల్లలకు**

### మత్తయి 16 నుండి 28 వరకు

1. గ్రద్దలు ఎక్కడ పోగవుతాయి?
2. ఎవరి పేరట అనేకులు వచ్చి పలువురిని మోసం చేస్తారు?
3. నిత్యజీవమునకు ఎవరు వెళ్తారు?
4. మెలుకువగా ఉండి ఏమి చేయ్యాలి?
5. ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నదేమిటి?
6. పరలోకం ఎలాంటివారిది?
7. ఏ మొక్క పెళ్ళగించబడుతుంది?
8. ఏడు రొట్టెలు కొన్ని చిన్న చేపలు ఎంతమందికి పంచిపెట్టారు?
9. ఎవరి ముఖము సూర్యునివలె ప్రకాశించింది?
10. ఏ సమయములో దేశమంతట చీకటి కమ్మెను?

**సరియైన జవాబులు వ్రాసిన వారు 7306935455 ఈ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరు.**

**క్విజ్ 6 కి సమాధానములు వ్రాసినవారు:** 1. Swetha 2. Sanjit Paul 3.Charan Chand 4. Venny

### సిలువలో దివ్యమైన యేసు క్రీస్తు యొక్క 7 వాక్కులు

1. తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము (లూకా 23:34).
2. నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను (లూకా 23:43).
3. అమ్మా, యిదిగో నీ కుమారుడు...యిదిగో నీ తల్లి (యోహాను 19:26,27).
4. ఏలీ,ఏలీ, లామా సబక్తానీ ఆ మాటకు నా దేవా,నా దేవా, నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి. (మార్కు 15:34, మత్తయి 27:46).
5. నేను దప్పిగొనుచున్నాను (యోహాను 19:28).
6. సమాప్తమైనది (యోహాను 19:30).
7. తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను (లూకా23:46).